


# నవభూమి వరంగల్

అనుబంధం

12 ఫిబ్రవరి,2025 బుధవారం పేజీలు:3

www.epaper.navabhoomi.in


### బీచుపల్లి గురుకుల ప్రిన్సిపల్‌ను వెంటనే

# సస్పెండ్ చేయాలి

- టీచర్లను వేధింపులకు గురి చేస్తున్న కీచక ప్రిన్సిపల్
- పాత ఫర్నిచరుతో పాటు పచ్చని చెట్లను సైతం అమ్ముకున్న ఘనుడు
- గతంలోనూ రెండు సార్లు సస్పెండ్ అయినా మారని తీరు
- కీచక ప్రిన్సిపల్‌పై విచారణ జరిపి క్రిమినల్ కేసులు నమోదు చేయాలి
- బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్





**పెబ్బేరు ఫిబ్రవరి 11 (నవభూమి):** బీచుపల్లి గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ ను వెంటనే సస్పెండ్ చేసి అతనిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండలంలోని బీచుపల్లి గురుకుల పాఠశాలను స్థానిక నాయకులతో కలిసి సందర్శించారు. పాఠశాల కిచెన్, డైనింగ్ హాల్, తరగతి గదులను పరిశీలించి, పాఠశాల విద్యార్థులతో ముచ్చటించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను, ముఖ్యంగా మహిళా టీచర్లను ప్రిన్సిపల్ వేధిస్తున్నాడని తమ దృష్టికి వచ్చిందన్నారు. గత కొద్ది రోజుల క్రితం బీచుపల్లి గురుకుల విద్యార్థులు కాలినడకన 16 కిలోమీటర్లు నడుచుకుంటూ వెళ్లి ప్రిన్సిపల్ శ్రీనివాస్ మాకొద్దు అంటూ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినా ఇప్పటివరకు ఉన్నతాధికారులు ప్రిన్సిపల్ పై ఎలాంటి చర్య తీసుకోకుండా కొనసాగించడంపై ఆందోళన వ్యక్తం చేశారు. కీచక ప్రిన్సిపల్ టీచర్లను వేధింపులకు గురిచేయడమే గాక పాత ఫర్నిచరుతో పాటు పచ్చని చెట్లను సైతం అమ్ముకున్న ఘనుడని మండిపడ్డారు. ఈ కీచక ప్రిన్సిపల్ గతంలోనూ రెండు సార్లు సస్పెండ్ అయ్యాడని, అయినా కూడా తీరు మార్చుకోకుండా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. పాఠశాలలో మౌలిక వసతులు కూడా సరిగా లేవని, విద్యార్థులకు మరుగుదొడ్లు నిర్మించారు కానీ వాటికి నీటి సౌకర్యాన్ని కల్పించకపోవడంతో అవి నిరుపయోగంగా ఉన్నాయన్నారు. పక్కనే ఉన్న కృష్ణానది నుండి లిక్కర్ కంపెనీకి నీళ్ళు ఇస్తున్న ప్రభుత్వం విద్యాలయానికి ఇవ్వకపోవడం దారుణమన్నారు. స్థానిక ఎమ్మెల్యే విజయుడు, ఎమ్మెల్సీ చల్లా వెంకటరామిరెడ్డి ఇంతవరకు గురుకుల పాఠశాలను సందర్శించిన దాఖలాలు లేవని పేర్కొన్నారు. కూరగాయలు కడగకుండానే కట్ చేసి విద్యార్థులకు భోజనం ఏర్పాటు చేస్తున్నారని వంట సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణని కలిసి తక్షణమే ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ను సస్పెండ్ చేయాలని ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులు నరసింహ యాదవ్, నాయకులు వివి గౌడ్, వనం తిరుపతయ్య యాదవ్, బత్తుల జితేందర్, రాఘవేందర్ గౌడ్, దేవర శివ, నాగరాజు యాదవ్, వసంత చారి, బోయ ఈదన్న, తెలుగు నాగరాజు,గౌతమ్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

### స్థానికసంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్పార్టీ

# సత్తాను చాటాలి

- పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్పార్టీ ఇన్చార్జి అనుమాండ్ల.ఝాన్సీ రాజేందర్‌రెడ్డి



**పాలకుర్తి నవభూమి ఫిబ్రవరి 11** స్థానికసంస్థల ఎన్నికల్లో పాలకుర్తి నియోజక వర్గంలోని గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ అన్ని స్థానాలను గెలిచి సత్తాను చాటాలని కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి అనుమాండ్ల. ఝాన్సీ రాజేందర్రెడ్డి పిలుపునిచ్చారు.మంగళవారం జిల్లాలోని దేవురుప్పల మండల రామరాజు పల్లి గ్రామంలో నిర్వహించిన కార్యకర్తలతో ముఖాముఖి సమావేశంలో ఆమె ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు..గత ప్రభుత్వం ప్రజలను పట్టించుకోలేదని ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోని పేద ప్రజలకు అన్ని విధాలుగా న్యాయం జరుగుతుందని అన్నారు..ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ప్రతి అర్హునికి ప్రభుత్వ పథకాలు అందుతాయన్నారు. బిఆర్ఎస్ నాయకులు ప్రజలను మోసం చేస్తూ తిరుగుతున్నారని, పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే అన్ని విధాలుగా అభివృద్ధి జరుగుతుందన్నారు..రుణమాఫీ చేసిన ఘనత ప్రజా ప్రభుత్వానికే దక్కిందని ఆన్నారు. 200 యూనిట్ల ఉచిత కరెంటు అందిస్తున్న ఘనత ప్రజా ప్రభుత్వానిదే నన్నారు. ప్రతిపక్షాలు కాంగ్రెస్ ప్రభత్వంపై దుష్ప్రచారాలు చేస్తున్నారని, వాటిని గ్రామస్తులు నమ్మవద్దన్నారు. భూమిలేని పేదలనుగుర్తించి రైతుభరోసా అందిస్తుందని ఆన్నారు.కొత్త,పాత అని తేడా లేకుండా అందరూ కలిసి కట్టుగా పని చేసి పార్టీని మరింత ముందుకు తీసుకుపోవాలన్నారు. పార్టీలో కష్టపడ్డవారికి తగిన గుర్తింపు ఉంటుందని,వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటానని అన్నారు.పాలకుర్తి ప్రజలకు అండగా ఉంటామన్నారు. రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని చిత్తు చిత్తుగాఓడించి గట్టిగా దెబ్బను తీయాలని అన్నారు, ప్రజా ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజలకు వివరించాలని కోరారు..ప్రజలు కాంగ్రెస్ పార్టీపై నమ్మకంతో ఉన్నారని.స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చూపాలని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారి నాయకత్వంలో అఖండ విజయం సాధించాలని పిలుపునిచ్చారు.ఈ కార్య క్రమంలో మండల నాయకులు, సీనియర్ నాయకులు, యూత్ నాయకులు, మహిళ నాయకులు, గ్రామనాయకులు, తదితరులు, పాల్గొన్నారు..



# విద్య,ఉపాధి,సంక్షేమం బీజేపీ పార్టీతోనే సాధ్యం

# కష్టపడిన కార్యకర్తలకే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రాధాన్యత

**ఎమ్మెల్సీ, ప్రాదేశిక, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులదే విజయం..**

**ప్రజా ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి.**

**సోమేశ్వరాలయంలో ప్రత్యేక పూజలో పాల్గొన్న పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి**

**పాలకుర్తి నవభూమి ఫిబ్రవరి 11** కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకే ప్రాదేశిక ఎన్నికలతో పాటు, స్థానిక సంస్థల్లో ప్రాధాన్యతతో గెలిపించుకుంటామని పాలకుర్తి ఎమ్మెల్యే మామీడాల. యశస్విని రెడ్డి అన్నారు..సోమవారం మండల కేంద్రంలోని శ్రీసోమేశ్వర లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో ఎమ్మెల్సీ,, ప్రాదేశిక, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధించాలని కోరుతూ ప్రత్యేక పూజలు నిర్వహించారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సీఎం రేవంత్రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలోను ఏర్పడిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే ఎమ్మెల్సీతో పాటు, ప్రాదేశిక, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తాయని తెలిపారు.మొదటినుండి అనేకఆటుపోట్లను ఎదుర్కొంటూ, కాంగ్రెస్ పార్టీ జెండా మోసి, ఎమ్మెల్యేగా గెలిపించుకున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకే మొదటి ప్రాధాన్యత ఇచ్చి గెలిపించుకుంటామని తెలిపారు..కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన కార్యకర్తలనేగెలిపించుకుంటు వారి రుణం తీర్చుకుంటానని భరోసా ఇచ్చారు. రాష్ట్రం అప్పుల ఊబిలో ఉన్నప్పటికీ ధైర్యసహసాలతో సీఎం రేవంత్ రెడ్డి సంక్షేమ పథకాల అమలులో పారదర్శకంగా ప్రజలకు పరిపాలన అందిస్తున్నారని తెలిపారు. .పదేళ్లలో చేయలేని రుణమాఫీని ఒక్క ఏడాదిలోనే చేసిన ఘనత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి దక్కిందన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గ్రామీణ ప్రాంతాల్లో గడపగడపకు తీసుకెళ్లి ప్రజలను చైతన్య చేసే విధంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సైనికుల వలె పనిచేయాలని పిలుపునిచ్చారు. పేద ప్రజలు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలను గుండెల్లో పెట్టుకున్నారని, ఆ పథకాలే ఎమ్మెల్సీ అభ్యర్థితో పాటు ప్రాదేశిక, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తాయని తెలిపారు. కార్యకర్తలు అందరూ సమన్వయంతో పని చేసినప్పుడే ప్రతిపక్షాలగుండెల్లో రైళ్లు పరుగెడుతాయని, సమన్వయంతో పని చేసేందుకు పటిష్టమైన ప్రణాళికతో ముందుకు సాగాలన్నారు..ఈకార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, మాజీ ఎంపీపీ గడ్డం యాక సోమయ్య, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు గోనె మహేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ పోగు శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి పట్టణ అధ్యక్షుడు కమ్మగాని నాగన్న గౌడ్, జిల్లా నాయకులు మొలుగూరి యాకయ్య గౌడ్, బొమ్మగాని భాస్కర్ గౌడ్, పెనుగొండ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పుట్ట శైలజ జన్మదిన వేడుకలు

**కాటారం,ఫిబ్రవరి 11 నవభూమి:**మంథని నియోజకవర్గ మహిళా విభాగం అధ్యక్షురాలు కేదారి గీత ఆధ్వర్యంలో మంథని మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ జన్మదిన వేడుకలను మంగళవారం రోజున మహాదేవపూర్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు.బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, నాయకులు పుట్ట శైలజ జన్మదినం సందర్భంగా ప్రత్యేక కేక్ కట్,స్వీట్లు పంపిణీ చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో మహదేవపూర్ మాజీ సర్పంచ్ శ్రీపతి బాబు,మాజీ ఉప సర్పంచ్ సల్మాన్ ఖాన్,టౌన్ అధ్యక్షులు కుర తోట రాకేష్,యూత్ మండల అధ్యక్షుడు అలీమ్ ఖాన్,మాజీ గౌరవ వార్డు సభ్యులు శంకర్,సిరంగి రవీందర్,మాజీ కాళేశ్వరం దేవస్థాన చైర్మన్ పోత వెంకటస్వామి,సాజిత్,రాజశేఖర్,కారంగుల బాబురావు,వంశీ,మధు, ఇస్తాక్, నరసింహస్వామి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



## విద్య,ఉపాధి,సంక్షేమం

# బీజేపీ పార్టీతోనే సాధ్యం

◆ **కాటారం మండల బీజేపీ పార్టీ అధ్యక్షుడు పాగె రంజిత్ కుమార్**



**కాటారం,ఫిబ్రవరి 11 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో మంగళవారం రోజున గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో బాగంగా మండల బీజేపీ పార్టీ ఆద్వర్యంలో మండల స్థాయి సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో బీజేపీ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్. అంజిరెడ్డి కి సంబంధించిన ఎన్నికల కరపత్రాన్ని మండల బీజేపీ నాయకులతో కలిసి బీజేపీ పార్టీ అధ్యక్షుడు పాగె రంజిత్ కుమార్ విడుదల చేసారు.ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు పాగె రంజిత్ కుమార్ మాట్లాడుతూ ఆరు గ్యారెంటీలు అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విఫలం అయిందని,విద్య కు 15% బడ్జెట్ కేటాయించలేక పోయిందని,నిరుద్యోగ భృతి ఇవ్వకుండా యువతను మోసం చేసిందని, కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి తన కార్పొరేట్ విద్య ,వ్యాపారం కోసమే పోటీ చేస్తున్నాడని,తెరాస అసలు అభ్యర్థి నే పెట్టలేదు కాబట్టి మండలిలో ప్రశ్నించే గొంతుక అయినా బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.అలాగే కాటారం మండలంలో బీజేపీ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో ప్రచారం కోసం ప్రతి 25 మంది ఓటర్ల కు ఒకరిని ఇంచార్జి గా,జిల్లా పార్టీ నుండి సమన్వయము కోసం కాటారం మండల బీజేపీ ఎమ్మెల్సీ ఎన్నికల కన్వీనర్ గా మహాదేవపూర్ మండల మాజీ బీజేపీ పార్టీ అధ్యక్షుడు ఆకుల శ్రీధర్ ను,కో కన్వీనర్ గా బండం మల్లారెడ్డి లను నియమించామని తెలియజేశారు.ఈ కార్యక్రమం లో మండల బీజేపీ పార్టీ అధ్యక్షుడు అధ్యక్షుడు పాగె రంజిత్ కుమార్,ఎమ్మెల్సీ మండల కన్వీనర్ ఆకుల శ్రీధర్,కో కన్వీనర్ బండం మల్లారెడ్డి, సీనియర్ నాయకులు చీర్ల తిరుపతి రెడ్డి,అయిత వీరారెడ్డి,జిల్లెల్ల శ్రీశైలం,ఐలయ్య యాదవ్,బొంతల రవి,మంత్రి సునీల్,పర్శవేన రమేష్,స్వామి యాదవ్,చీర్ల అశోక్ రెడ్డి,గంట మహేష్,కస్తూరి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనాథ

# ఆడపిల్లలకు ఉచిత వివాహాలు

◆ **ప్రొపెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ ఐలి మారుతి**





**కాటారం,ఫిబ్రవరి 11 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి మంగళవారం రోజున మండల కేంద్రంలో మాట్లాడుతూ తల్లిదండ్రులు లేని అనాధ ఆడ బిడ్డలకు ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా వివాహాలు చేయ బడునని తెలిపారు.తల్లి తండ్రిని కోల్పోయి అభాగ్యులైన అనాధ ఆడబిడ్డలకు,కుల మతాలకు అతీతంగా వారి యొక్క సాంప్రదాయ పద్ధతిలో వారికి 18 సంవత్సరాలు నిండి ఉన్న వారికి ఇష్టమైన వారి తోనే వారి కుటుంబ పెద్దల సమక్షం లో నిర్ణయించబడిన వివాహాలు మాత్రమే జరిపించబడునని అన్నాడు.వారి సొంత తల్లి దండ్రులు ఉంటే వారి వివాహం ఎలా జరిపించ బడునో అలాగే వారి వివాహం అంత వైభోగంగా జరిపిస్తామని అన్ని తామే అయ్యి పుస్తె మట్టలు, స్టీల్ సామాగ్రి,బీరువ,కూలర్,మిగతా సామాన్లు అలాగే వివాహ అనంతరం భోజనాలు కూడా మేమే చూసుకుంటాం అని సొంత అన్న లాగా కాళ్లు కడిగి కన్యా దానం చేస్తామని తెలియ జేశాడు.ఈ నూతన వధూవరులకు వచ్చే ఏప్రిల్ నెలలో వివాహం జరిపిస్తామని ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి ఒక ప్రకటనలో తెలియజేశారు.ఈ అవకాశాన్ని అనాధ ఆడపిల్లలు వినియోగించు కోవాలని ఎవరైనా ఉంటే ఈ ఫోన్ నెంబర్ లకు 9391075767,8185036527 ఫోన్ చేసి సమాచారం తెలుపాలని కోరాడు.తల్లి,తండ్రి లేని అనాధ ఆడబిడ్డలకు మాత్రమే ఈ అవకాశం కల్పించబడింది అని తెలిపాడు.

# మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఓటర్ల జాబితా ప్రచురణ


**కాటారం,ఫిబ్రవరి 11 నవభూమి ప్రతినిధి:**మండల ప్రజా పరిషత్,జిల్లా ప్రజా పరిషత్ (ఎంపీటీసీ/ జడ్పీటీసీ) రాబోవు ఎన్నికల కొరకు ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంల ముసాయిదా ఓటర్ల జాబితాను మంగళవారం రోజు మండల ప్రజా పరిషత్ కాటారం కార్యాలయం నందు కాటారం ఎంపిడిఓ,సిబ్బంది తో కలిసి జాబితాను ప్రకటించారు.ఇట్టి ఓటర్ల జాబితాపై తేదీ 13/02/2025 గురువారం రోజున మధ్యాహ్నం 2.30 గంటలకు కాటారం మండల కార్యాలయం లో మండలం లోని అన్ని రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధులతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఇట్టి సమావేశానికి అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు హాజరై ఓటరు జాబితాలను పరిశీలించి,సలహాలు,సూచనలు, అభ్యంతరాలు ఉంటే తెలియ జేయగలరని మండల అధికారులు కోరారు.కావున అందరూ సకాలంలో హాజరై మీ మీ అభ్యంతరాలు తెలియ జేయాలని కాటారంఎంపిడిఓ అడ్డూరి బాబు తెలిపారు.



## అమ్మ ఆదర్శ పాఠశాల మరమ్మతుకు మంజూరైన నిధుల పనులు కాలయాపన

### శాతపురం గ్రామ బిజెపి పార్టీ 41వ బూత్ అధ్యక్షులు ఇటికాల సోమాజీ





**పాలకుర్తి నవభూమి ఫిబ్రవరి 11** జిల్లాలోని పాలకుర్తి మండలం శాతాపురం గ్రామంలో అమ్మ ఆదర్శ పాఠశాల మరమ్మతుకు మజురైన నిధుల పనులు కాలయాపనతో మభ్యపెట్టడం సబబు కాదని బిజెపి పార్టీ గ్రామ 41వ భూత్ అధ్యక్షులు ఇటికాల.సోమాజీ విమర్శించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్రం ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాల కింద విడుదలైన నిధులలో ఇప్పటివరకు మంచినీరు కరెంటు ,ప్రహరీ గోడ నిర్మాణం పనులకు కాంట్రాక్టర్ అడ్వాన్స్ కింద దాదాపు3లక్షల రూపాయలను అడ్వాన్స్ క్రింద తీసుకొని ఇప్పటివరకు ఎలాంటి పనులు చేయకుండా కాలయాపన చేస్తూ ప్రజలను మభ్యపెట్టడం పాఠశాలలోని విద్యార్థులను ఇబ్బంది పెట్టడమనేది సరైనది కాదని మండిపడ్డారు.ఇప్పటికైనా పనులను వెంటనే చేపట్టాలని లేని పక్షంలో ఉన్నతమైన అధికారుల దృష్టికైనా తీసుకువెళ్లి క్రమశిక్షణ చర్యలు తీసుకునే వరకు వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఎటువంటి చర్యలకైనా సిద్ధమని అన్నారు.ఈకార్యక్రమంలో 42వ బూత్ అధ్యక్షులు బొందుగుల రాము,బొందుగుల కనకరాజు, బోందుగుల లక్ష్మణ్, గన్న భాస్కర్,తోడేటి యకన్న, కంజర్ల.యకన్న, తొడేటి.గణేష్,భూక్యా మహేష్ తదితరులు పాల్గొన్నారు

## గుడుంబా తయారు చేస్తే చర్యలు తప్పవు

**తొర్రూరు, నవభూమి :** ఎవరైనా గుడుంబా తయారు చేసినా రవాణా చేసినా కఠిన చర్యలు తప్పవని తొర్రూరు ఎక్సైజ్ ఇన్చార్జి సిఐ ఆర్.ప్రవీణ్ అన్నారు. తొర్రూరు ఎక్సైజ్ పరిధిలో స్పెషల్ డ్రైవ్ లో భాగంగా వరంగల్ డిప్యూటీ కమిషనర్ అంజన్ రావు ఆదేశాల మేరకు పలు ప్రాంతాలలో గత ఐదు రోజులపాటుగా దాడులు నిర్వహించారు.ఈ దాడులలో నాటు సారాయి, నల్ల బెల్లం, పట్టిక విక్రయిస్తున్న 24 వ్యక్తులపై 16 కేసులు నమోదు చేసి 9 ద్విచక్ర వాహనాలు, ఒక కారు 900 కేజీల నల్ల బెల్లం,200 కేజీల పట్టిక,120 లీటర్ల నాటు సారాయి స్వాధీనం చేసుకున్నారు.ఈ సందర్భంగా సిఐ ప్రవీణ్ మాట్లాడుతూ సారా తయారీకి వినియోగించే బెల్లం ఇతర మూడు పదార్థాల క్రయవిక్రయాలు రవాణా జరగకుండా తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. గుడుంబా ఆనవాళ్లు లేకుండా చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని, గుడుంబా నిర్మూలనకు ప్రజలంతా సహకరించాలని కోరారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్సైలు ఎం.రవళి రెడ్డి, ఎన్. శంకర్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



### ఆరోగ్యంతోనే విద్యపై

# ఇష్టత ఆసక్తిని పెంచుకోవాలి

- ఉత్తమ ఫలితాల సాధనకు నిరంతరం తపించి పోటీతత్వానికి ఎంతో అవసరం
- ఆహ్లాదకరమైన వాతావరణంలో పక్కా ప్రణాళికతో మార్గనిర్దేశనం చేసుకోవాలి
- క్రమశిక్షణ, పట్టుదల విజయసోపానాలుగా నిలుస్తాయి
- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్



**జనగామ నవభూమి ప్రతినిధి ఫిబ్రవరి 11** ఆరోగ్యంతోన్టే విద్యపై ఇస్టత ఆసక్తిని పెంచుకోవాలని ఉత్తమ ఫలితాల సాధనకు నిరంతరం తపించి పోటితత్వానికి ఎంతో అవసరమని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు.ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని విద్యలో ఉత్తమ స్థాయి ఫలితాలు సాధించేందుకు జిల్లా యంత్రాంగం వేస్తున్న అడుగులకు ఎంతో ఫలితాలను ఇస్తున్నాయన్నారు. దాతల సహకారం లభించడం విద్యాశాఖ అధికారులు అంకిత భావంతో పనిచేయడం విద్యార్థులు పాఠశాలలకు100శాతం హాజరవుతు వార్షిక పరీక్షలకు సిద్ధమవుతున్నారన్నారు. మంగళవారం జిల్లాలోని నర్మెట్ట మండల కేంద్రంలో ఎస్ఎస్సి. విద్యార్థులకు నిర్వహించిన ప్రేరణ కార్యక్రమానికి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులతో పాటు ప్రైవేట్ పాఠశాల విద్యార్థులు సుమారు 300 మంది విద్యార్థులు హాజరయ్యారు.విద్యశాఖలోని వివిధ సబ్జెక్టు నిపుణులైన ఉపాధ్యాయులు పాల్గొనగా ఉదయం 9గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు 7 సబ్జెక్టులపై విద్యార్థులలో నెలకొన్న అపోహలు, అనుమానాలను నివృత్తి చేసేందుకు రాష్ట్ర స్థాయి నుండి ఆయా సబ్జెక్టులలో నిష్ణానితులైన శిక్షకులను ఈప్రేరణ కార్యక్రమానికి రప్పించారు.విద్యార్థుల ఉజ్వల భవిష్యత్కు మార్గనిర్దేశనం చేస్తున్నారు.జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగంతో విద్యార్థులను ఉత్తేజ భరితులను చేస్తూ మానసిక ధైర్యాన్నిచ్చారు. వారిలో నెలకొన్న అపోహలు తొలగిస్తూ ఆత్మస్థైర్యాన్ని పెంపొందించారు.విద్యపై ఇష్టత పెంచు కోవాలని అత్యుత్తమ మార్కులను సాధించి జిల్లాను రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలపాలన్నారు.పరీక్షలు సమీపిస్తున్నందున సమయాన్ని ఏమాత్రం వృధా చేయరాదన్నారు. ప్రతి విద్యార్థి ప్రణాళికతో విద్య నభ్యసించాలన్నారు. ప్రధానంగా5 అంశాలపై దృష్టి పెట్టాలన్నారు.సమయానికి భోజనం చేయాలని, ఆరోగ్యంగా ఉంటేనే విద్యపై ఆసక్తి కలుగు తుందన్నారు.పిల్లల భవిష్యత్ను ఉజ్వలంగా తీర్చిదిద్దుకునేందుకు దాతలు ముందుకు రావడం హర్షణీయమన్నారు.విద్యార్థుల మధ్య ఈఒరియంటేషన్ కార్యక్రమాలు ఐక్యతను పెంపొందిస్తాయన్నారు.విద్యలో చర్చ ద్వారా విజ్ఞానం బలీయంగా నాటుకుంటుందని చెప్పారు. అనంతరం దాతలు సమకూర్చిన పరీక్ష ప్యాడ్, స్కేల్, కంపాక్స్, పెన్ తదితర పరీక్ష సామగ్రితో కూడిన కిట్ ను విద్యార్థులకు కలెక్టర్ అందజేశారు.ఈకార్యక్రమంలో ఏఎంఓ .శ్రీనివాస్,ఎం.ఈ.ఓ.మడుపల్లి ఐలయ్య, ప్రధానోపాధ్యాయులు వేణు,గోపాల్ రెడ్డి, కమల,తహసీల్దార్ ఆంజనేయ చారి, సబ్జెక్టు నిపుణులు,రిసోర్స్ పర్సన్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

### ఇసుక లారీల అక్రమ రవాణాపై

# అధికారుల నిర్లక్ష్యం

- డాక్యుమెంట్లు సరిగా లేకుండా లారీల ద్వారా ఇసుక రవాణా
- అక్రమంగా రవాణా చేస్తున్న ఇసుక లారీలపై మండిపడ్డ బిఆర్ఎస్ నాయకుడు రామిల్ల కిరణ్

**కాటారం,ఫిబ్రవరి 11 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రములో ఎలాంటి డాక్యుమెంట్లు,ఎలాంటి పేపర్స్ లేకుండా అక్రమంగా రవాణా చేస్తూన్న ఇసుక లారీల పై ఎలాంటి చర్యలు తీసుకోకుండా అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారంటే వారి దగ్గర నుండి ముడుపులు ఎన్ని ముడు తున్నాయని మండల బిఆర్ఎస్ నాయకుడు రామిళ్ళ కిరణ్ డిమాండ్ చేశాడు.అంతె కాకుండా ఎంతో మంది ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని,వారి వ్యక్తి గత పనుల కోసం నిత్యావసర సరుకుల గురించి బయటకి వెళ్తే మళ్లీ ఇంటికీ తిరిగి వెళ్తామా లేదా అనే భయంతో ప్రజలు బయటకి వస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశాడు.ఈ మధ్య చూస్తున్నట్లైతే గత నాల్గు రోజుల క్రితం తోట రవి అనే నిరుపేద లారీ ప్రమాదంలో రెండు కాళ్ళు తొక్కించుకుని సుమారు 50 మీటర్లు ఈడ్చుకుంటూ వెళ్లి మార్గ మద్యంలో ప్రజలు చూసి అడ్డం తిరుగుతే తప్ప అతను ఆపకుండా వెళ్ళిండు అంటే ప్రభుత్వం కు సంబంధించిన అధికారులు,స్థానిక ఎమ్మెల్యే ఎంత సొమ్ము వెనకాల వేసుకుంటున్నారో దీన్ని బట్టి అర్థం అవుతుందని,ప్రజలు అన్ని గ్రహిస్తున్నారని ఆరోపించాడు.ఇకనైనా అధికారులు ముడుపు లకే పరిమితం కాకుండా ప్రజల ప్రాణాలు కాపాడాలని బిఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు.మొన్న ప్రమాదానికి గురైన ఇసుక లారీ కి డాక్యుమెంట్లు సరిగా లేవు కానీ దర్జాగా అంతర్జాతీయ రహదారి పై ఇసుక రవాణా చేస్తున్నారంటే దాని వెనుక దాగి ఉన్న ఆంతర్యం ఏమిటో అని ఆరోపించాడు.మంత్రి శ్రీధర్ బాబు, మండల అధికారులు చొరవ తీసుకుని మండల కేంద్రం మీదుగా రవాణా చేస్తున్న ఇసుక లారీ లను అదుపు లోకి తీసుక రావాలని ప్రజల పక్షాన డిమాండ్ చేస్తున్నాం అని పేర్కొన్నాడు.



## ఇసుక అక్రమ రవాణాపై కఠిన చర్యలు : ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్

### 100 నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం అందించవచ్చు

### నిబంధనలు ఉల్లంఘించే వారిపై పీడీపీపీ, మైన్స్ చట్టం కింద కేసులు నమోదు









**మహబూబాబాద్ ఫిబ్రవరి 11, నవభూమి:** జిల్లాలో ఇసుక అక్రమ రవాణా చేస్తున్న వారిపై కఠినంగా చర్యలు తీసుకోవాలని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై పీడీపీపీ చట్టం, మైన్స్ చట్టం కింద కేసులు నమోదు చేయాలని జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, జిల్లాలో అనుమతి లేకుండా ఇసుక రవాణా చేస్తే ప్రభుత్వ నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. పోలీసులు ఇప్పటికే ఇసుక అక్రమ రవాణాపై ప్రత్యేక దాడులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఇసుక అక్రమ రవాణా లేదా అధిక ధరలకు విక్రయాన్ని నిరోధించేందుకు ప్రజలు 100 నంబర్‌కు ఫోన్ చేసి పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలో ఎక్కడైనా ఇసుకను అక్రమంగా తరలించినా, అధిక ధరలకు విక్రయించినా, సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రభుత్వం కేటాయించిన ఇసుక రీచ్‌లు, స్టాక్ పాయింట్ల భద్రతను పెంచేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్టు ఎస్పీ తెలిపారు. ప్రభుత్వ అనుమతి పొందిన వ్యక్తులు మాత్రమే ఇసుక రవాణా, విక్రయానికి అర్హులని స్పష్టం చేశారు.కొంతమంది సబ్ కాంట్రాక్టర్లు లేదా ఇతర పేర్లతో లావాదేవీలు జరిపే ప్రయత్నం చేస్తున్నారని, అటువంటి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ హెచ్చరించారు.జిల్లాలో ఇసుక మాఫియాపై ఉక్కుపాదం మోపుతామంటూ, అక్రమ రవాణా చేసే వారిపై రహస్య పెట్రోలింగ్ నిర్వహించి కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు స్పష్టం చేశారు.మహబూబాబాద్ జిల్లాలో ఇసుక అక్రమ రవాణాను పూర్తిగా నిర్మూలించే దిశగా పోలీసులు కఠినంగా వ్యవహరించనున్నారు.

### జవహర్ నవోదయ విద్యాలయ ఏర్పాటుకు

# జనగామకు అన్ని అర్హతలున్నాయి

- గ్రామీణ విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో అవసరం
- వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు :డాక్టర్. కడియం.కావ్య



**జనగామ నవభూమి ప్రతినిధి ఫిబ్రవరి 11**జవహర్ నవోదయ విద్యాలయ ఏర్పాటుకు జనగామ జిల్లాకు అన్ని అర్హతలున్నాయని గ్రామీణ విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో అవసరమని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్.కడియం.కావ్య తెలిపారు.ఈసందర్భంగా వరంగల్ ఎంపి మాట్లాడుతూ,కేంద్ర పాఠశాల విద్య శాఖ సెక్రటరీ, కేంద్ర నవోదయ విద్యాలయ సమితి కమీషనర్లను మంగళవారం మర్యాద పూర్వకంగా కలసి జనగామ జిల్లాలో జవహర్ నవోదయ విద్యాలయాన్ని మంజూరు చేయాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేసినట్లు తెలిపారు. ఢిల్లీలో కేంద్ర పాఠశాల విద్య శాఖ సెక్రటరీ సంజయ్ కుమార్,కేంద్ర నవోదయ విద్యాలయ సమితి కమీషనర్ ప్రాచీపాండేలతో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య సమావేశం అయ్యారు. తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన జనగామ జిల్లాలో జవహర్ నవోదయ విద్యాలయాన్ని మంజూరు చేయాలని ఈసందర్భంగా వినతి పత్రం అందజేశారు.జిల్లాలో అత్యధికంగా షెడ్యూల్డ్ కులాలు,షెడ్యూల్డ్ తెగలుబలహీన వర్గాలకు చెందిన ప్రజలు ఉన్నారని, ఈ ప్రాంతం తక్కువ అక్షరాస్యత రేటును కలిగి ఉందని తెలిపారు. జవహర్ నవోదయ విద్యాలయాన్ని మంజూరుచేస్తే ఎంతోమంది నిరుపేద విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. జవహర్ నవోదయ విద్యాలయ ఏర్పాటుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ స్థలాన్ని కేటాయించ డానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.జనగామ జిల్లాలో జవహర్ నవోదయ విద్యాలయం ఏర్పాటు జరిగితే విద్యార్థులు ఇక్కడకు చేరుకోవడానికి మెరుగైన రవాణా సౌకర్యం ఉందని, ఇటు నేషనల్ హైవేతో పాటు రైల్ మార్గం కూడా అందుబాటులో ఉన్నట్లుగా ఎంపీ తెలియజేసారు. ఎంపీ అభ్యర్ధన పట్ల కేంద్ర పాఠశాల విద్య శాఖ సెక్రటరీ సంజయ్ కుమార్,కేంద్ర నవోదయ విద్యాలయ సమితి కమీషనర్ ప్రాచీపాండే సానుకూలంగా స్పదించినట్లు ఎంపీ తెలిపారు.

# పన్నుల వసూళ్లు చట్ట ప్రకారం జరగాలి

- మార్చి31వలోపు రూ.6.50 కోట్లలో 5 కోట్లు వసూళ్లతో. 85శాతం పూర్తి కావాలి
- ఎల్ఆర్ఎస్కు ప్రాధాన్యతతో భవన నిర్మాణ అనుమతులు ఇవ్వాలి
- కమర్షియల్ టాక్స్ వసూళ్లు వేగవంతంగా జరగాలి
- మున్సిపల్ అధికారులను ఆదేశించిన కలెక్టర్
- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్



**జనగామ నవభూమి ప్రతినిధి ఫిబ్రవరి 11** పట్టణంలో పన్నుల వసూళ్లు చట్ట ప్రకారం జరగాలని మార్చ్31లోపు రూ.6.50కోట్లలో 5కోట్లు వసూళ్లతో 85శాతం పూర్తి కావాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు మంగళవారం పట్టణంలోని మున్సిపాలిటీ కార్యాలయ సమావేశమందిరంలోకమీషనర్ ఆధ్వర్యంలో ప్రత్యేక అధికారి అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్తో కలిసి ప్రధాన అజెండా అంశాలైన టాక్స్ వసూళ్లు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల వివరాల సేకరణ ఎల్ఆర్ఎస్.భవన నిర్మాణ అనుమతులు తదితర అంశాలపై కలెక్టర్ సమగ్రంగా సమీక్షించారు.ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,ఇంటిజ్ త్రాగునీటి పన్నుల వసూళ్లు వంద శాతం పూర్తి చేయాలన్నారు.చెత్త తరలింపు, ప్లాంటేషన్ నిర్వహణ పట్టణ ప్రకృతి వనాల నిర్వహణ నిరంతరం జరగాలన్నారు.రోడ్లపై చెత్త వేస్తూ ప్రజలను ఇబ్బంది పెడుతున్న వారిని నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నవారిని గుర్తించి కనీసం10మంది కైనా జరిమానా విధించాలన్నారు.పట్టణ ప్రకృతి వనాలు అవన్యూ ప్లాంటేషన్ తదితర మున్సిపాలిటీలోనాటినమొక్కలకు నీరుపోయాలని, వేసవికాలంలో ఒక్కమొక్క కూడా ఎండిపోకూడదన్నారు. నీటి ట్యాంకర్ లకు జిపిఎస్. సిస్టమ్ పెట్టాలని అధికారులకు సూచించారు.రోడ్లపై, నెల్లుట్ల చెరువు వద్ద, హైవే ప్రక్కన చెత్త వేసిన వారికి 25 వేల వరకు జరిమానా విధించాలన్నారు.వృధా వ్యర్థాల తరలింపు పై అడిగి తెలుసు కున్నారు. వార్డ్ అధికారులకు గుర్తింపు కార్డులు తప్పనిసరిగా ఉండాలన్నారు.ఏప్రిల్ 1వ తేదీన రూ.6.50 కోట్లలో 5 కోట్లు వసూళ్లుచేసిన వారిలో5గురికి బెస్ట్ఆఫీసర్గా అవార్డ్తో పాటు క్యాష్ ప్రైజ్ ఇవ్వడం జరుగు తుందన్నారు.అదేవిధంగా టాక్స్ పే చేసి ముందున్న వారిని మార్చి8వ తేదీన లక్కీ డ్రాతీసి బహుమతులు అందజేస్తామన్నారు. దీనిపై విస్తృత ప్రచారం చేయాలన్నారు.ఈసమీక్ష సమావేశంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, మేనేజర్ రాములు, వార్డ్ ఆఫీసర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# బర్డ్ ఫ్లూ వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**కాటారం,ఫిబ్రవరి 11 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం గట్లకుంట గ్రామ సమీపంలో ఉన్న కోళ్ల ఫారంను మంగళవారం రోజున మండల పశు వైద్య అధికారి,సిబ్బంది సందర్శించి బర్డ్ ఫ్లూ వ్యాధి సోకకుండా పలు సూచనలు చేశారు.బర్డ్ ఫ్లూ వ్యాధి పట్ల అవగాహన కల్పించారు.కోళ్ల ఫారం లోని పలు కోళ్లను పరిశీలించారు.కరోనా వైరస్ మహమ్మారి క్రమంగా తగ్గుముఖం పడుతోన్న తరుణంలో బర్డ్ ఫ్లూ రూపంలో మరో ముప్పు తరము కొస్తోంది.ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో వందలాది పక్షులు,కొల్లి బర్డ్ ఫ్లూ వ్యాధితో మృతి చెందాయన్నారు.దీంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్య నిపుణులు సూచించారు.బర్డ్ ఫ్లూ ని వైద్య పరిభాషలో ఏవియన్ ఇన్‌ఫ్లూయేంజా అంటారను సూచించారు.పక్షులలో సంక్రమించే హెచ్ 5 ఎన్1 రకం వైరస్ అయినప్పటికీ,ఇది మానవులకు హాని కలిగిస్తుందన్నారు.వ్యాధి సోకిన వ్యక్తిలో ఫ్లూ లాంటి లక్షణాలు ఉంటాయి. బర్డ్ ఫ్లూ లక్షణాలు ఇన్‌ఫ్లూయేంజా మాదిరిగానే ఉంటాయి.గొంతు నొప్పి,దగ్గు,జ్వరం,అతిసారం, తలనొప్పి శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది,వికారం, వాంతులు,ఎటువంటి లక్షణాలు లేకుండా కేవలం కంటికి కూడా సంక్రమించ వచ్చునని వైద్య నిపుణులు అంటున్నారు.బర్డ్ ఫ్లూ వ్యాధి పట్ల కోళ్ల ఫారం లో నిర్వాహకులు,గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమం లో కాటారం పశు వైద్య అధికారి,సిబ్బంది,కోళ్ల ఫారం నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.





# ఎన్నికల విధులలో సీనియారిటీ పాటిస్తూ డ్యూటీలు కేటాయించాలి



**మహాముత్తారం ఫిబ్రవరి11 నవభూమి:** ప్రస్తుతం జరగబోయే పంచాయితీ ఎన్నికలలో ఎన్నికల డ్యూటీలు ఉపాధ్యాయ ఉద్యోగులకు ఇష్టం వచ్చిన రీతిలో కేటాయించారని వాటిని సవరించి సీనియారిటీ ప్రాతిపదికన కేటాయించాలని డిటిఎఫ్ మరియు టిపిటిఎఫ్ జిల్లా శాఖలు డిపిఓ కు మరియు సిపిఓ ఆఫీసులలో మెమోరాండం ఇచ్చారు. ఎంతో పారదర్శకంగా నిర్వహించాల్సిన ఎన్నికలలో డ్యూటీలు సీనియారిటీ ప్రకారం కేటాయిస్తే బాగుంటుందని ఇప్పటికైనా అధికారులు %=ూ/ూ=ూ% ల డ్యూటీ లలో సీనియారిటీ ప్రాతిపదికన సవరించి కేటాయించాలని కోరారు. అదే విధంగా ఆరు నెలల లోపు పదవీ విరమణ పొందే ఉపాధ్యాయులకు కూడా ఎన్నికల విధులలో మినహాయింపు ఇవ్వాలని అదేవిధంగా వికలాంగులకు ప్రత్యేక అవసరాలు గల వారికి దీర్ఘకాలిక పేషెంట్లను మినహాయించాలని కోరారు. అదేవిధంగా జనగణలో పాల్గొన్న ఎన్యుమరేటర్ల భృతిని చెల్లించాలని డిపిఓ మరియు సిపిఓ గారికి మెమోరండం అందించారు. ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు పి, రమణారెడ్డి, డిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఐత తిరుపతి, టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బి సేవ నాయక్, టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వి, జగపతిరావు పాల్గొన్నారు.

# నేడే హైస్కూల్ విద్యార్థులతో విద్యా సదస్సు

## ప్రోగ్రాం చీఫ్ కోఆర్డినేటర్ లయన్ వై.సంజీవరెడ్డి

**జనగామ నవభూమి** నేటినుంచి 9, 10 వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక విద్యాసదస్సును బుదవారం ఉదయం జిల్లా కేంద్రంలోని సాయిరాం కన్వెన్షన్ హాల్లో నిర్వహిస్తున్నట్లు ప్రోగ్రాం చీఫ్ కోఆర్డినేటర్ లయన్ వై. సంజీవరెడ్డి తెలిపారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్థానిక లయన్స్ క్లబ్లు ఆబాద్ మిలీనియం సూర్య శ్రీసాయి, బి బాయ్స్, కింగ్స్ క్లబ్ల సంయుక్త ఆద్వర్యంలో నిర్వ హిస్తున్న ఈసదస్సులో ఫాకల్టీగా విజయవాడకు చెందిన పూర్వజిల్లా గవర్నర్ విశ్రాంత ఆచార్యులు లయన్ అన్నపరెడ్డి కోటిరెడ్డి పాల్గొని విద్యార్థులకు ఎయిమ్ యాక్ట్ - అచీవ్ అంశంపై విశ్లేషిస్తూ ప్రసంగిస్తారన్నారు. ఈసదస్సులో ముఖ్య అతిథిగా జిల్లా విద్యాశాఖాధికారి ఎం. రమేశ్ పాల్గొంటారని తెలిపారు. లయన్స్ జిల్లా గవర్నర్ లయన్ కుందూరు వెంకట్ రెడ్డి ప్రారంభించే ఈకార్యక్రమంలో గౌరవ అతిథులుగా పూర్వ జిల్లా గవర్నర్లు డా.డి. లవకుమార్రెడ్డి, లయన్ కన్న పరశురాములు పాల్గొంటారని,వారితో పాటు రీజియన్ చైర్మన్లు కలువల భాస్కర్ రెడ్డి, చందుపట్ల రవీందర్ రెడ్డి, జోన్ చైర్మన్లు భాష్యం రఘు పజ్జూరి.జయహరి,రంగరాజు ప్రవీణ్కుమార్ రీజియన్ కార్యదర్శులు కన్న.శ్రీనివాస్,పప్పు .వెంకట్రెడ్డి తదితరులు పాల్గొంటారనీ తెలిపారు జనగామ పట్టణ ప్రాంతంలో గల హైస్కూల్లకు చెందిన సుమారు1500 మంది విద్యార్థులు పాల్గొంటున్నారని అందరూ ఉదయం 10 గం ల వరకు సాయిరాం కన్వెన్షన్ హాల్ వద్దకు చేరుకోవాలని సంజీవరెడ్డి కోరారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన మాజీ ఉప సర్పంచ్




**కాటారం,ఫిబ్రవరి 10 నవభూమి ప్రతినిధి:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రం లో సబ్దార్ ను ముస్లిం అతను చిరు వ్యాపారం పాన్ టేలా నిర్వహిస్తూ కుటుంబాన్ని పోషిస్తు న్నాడు.వారం రోజుల క్రితం అకస్మాత్తుగా గుండె నొప్పి రావడంతో హుటాహుటిన ఆసుపత్రికి తరలించనా కూడా అకస్మాత్తుగా మృతి చెందాడు.ఇద్దరు పిల్లలతో కుటుంబాన్ని పోషిస్తూ,అందరికీ కలుపు కొలుగా ఉంటూ మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించున్న వ్యక్తి మరణంతో గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి.విషయం తెలుసుకున్న కాటా రం గ్రామ పంచాయతీ మాజీ ఉప సర్పంచ్ నాయిని శ్రీనివాస్ సోమవారం రోజున సర్దార్ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియ జేసి,కొంత ఆర్థిక సహాయం అందజేశాడు.మానవత్వంతో సహాయం చేసిన శ్రీనివాస్ ను పలువురు అభినందించారు.

# కంబాలపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థి బిర్రు అనీష్‌కు నేషనల్ మీన్స్-కమ్-మెరిట్ స్కాలర్‌షిప్





**మహబూబాబాద్, ఫిబ్రవరి 10, నవభూమి:** కంబాలపల్లి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న బిర్రు అనీష్ తన ప్రతిభను చాటాడు. 2025 ఫిబ్రవరి 8న విడుదలైన జాతీయ స్థాయి నేషనల్ మీన్స్-కమ్-మెరిట్ స్కాలర్‌షిప్ (ఎన్ఎంఎంఎస్ఎస్) ఫలితాల్లో అర్హత సాధించి, తన కుటుంబం,పాఠశాలకు గర్వకారణంగా నిలిచాడు. ఈ ప్రతిష్టాత్మక స్కాలర్‌షిప్ ద్వారా బిర్రు అనీష్ కు నాలుగు సంవత్సరాల పాటు ప్రతి సంవత్సరం ?12,000 ఆర్థిక సహాయం అందనుంది.పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.రమేష్ బాబు,బిర్రు అనీష్‌ను అభినందిస్తూ, ఈ విజయాన్ని విద్యార్థి యొక్క కృషికి మంచి గుర్తింపు అంటూ అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇది మా పాఠశాలకు గర్వకారణమని,విద్యార్థులు చదువులో మెరుగై, ఉన్నత స్థాయికి ఎదగాలని మేము కోరుకుంటున్నామని, మిగతా విద్యార్థులు కూడా అనీష్‌ను ఆదర్శంగా తీసుకుని తమ లక్ష్యాలను సాధించాలన్నారు.పాఠశాల ఉపాధ్యాయ బృందం జి. ఉప్పలయ్య, సోహెన్ బీ, ఆర్.శ్రీధర్ రెడ్డి, కె శ్రీనివాస్ రావు, తిరుపతి, సతీష్ కుమార్ ,సోమేశ్వర్మల్లారెడ్డి, వెంకటేశ్వర్లు, కృష్ణమూర్తి, యుంగందర్, వెంకటేశ్వర్లు, కవిత, బిర్రు అనీష్‌ను అభినందిస్తూ, ఇది ప్రతిభావంతులైన విద్యార్థులకు గొప్ప అవకాశమని, మిగతా విద్యార్థులు కూడా ఇదే మార్గంలో కృషి చేయాలని సూచించారు.

# ఎన్నికల నిర్వహణపై అధికారులకు శిక్షణ

## : కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

**మహబూబాబాద్ ఫిబ్రవరి 11,నవభూమి:**మంగళవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో రానున్న జడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికల నేపథ్యంలో రిటర్నింగ్, అసిస్టెంట్ అధికారులకు ఎన్నికల నిర్వహణపై శిక్షణా తరగతులు నిర్వహించారు.ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ, ఎన్నికల విధి నిర్వహణలో ఎన్నికల సంఘం సూచనలు, ఆదేశాల మేరకు పక్కాగా నిబంధనలు అమలు చేస్తూ పనిచేయాలని సంబంధిత సిబ్బందికి సూచించారు.జిల్లాలో 18 జడ్పిటిసి స్థానాలకు 18 రిటర్నింగ్ అధికారులు, 193 ఎంపీటీసీ స్థానాలకు 63 రిటర్నింగ్ అధికారులు, 63 అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, సంబంధిత ఎన్నికల విభాగం సిబ్బందికి మాస్టర్స్ ట్రైనర్స్ రామయ్య, ప్రవీణ్ లతో ఉదయం, సాయంత్రం సెషన్స్ నిర్వహించారు. ఎలాంటి సందేహాలు ఉన్నా నేరుగా గాని, ఫోన్‌లో గాని క్లారిఫికేషన్ తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఎన్నికల ప్రక్రియకు సంబంధించి విధి నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు, ఆటంకాలు లేకుండా ప్రతి ఉద్యోగి తమకు కేటాయించిన విధులను నిర్వర్తించాలని, ప్రతి అంశానికి సమాధానం ఎన్నికల సంఘం జారీ చేసిన ఆర్వో బుక్ లో ఉంటుందని తెలిపారు.ఈ శిక్షణ తరగతులలో అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టోప్పో (స్థానిక సంస్థలు), కే. వీరబ్రహ్మాచారి (రెవెన్యూ), జిల్లా పరిషత్ సీఈవో పురుషోత్తం, జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి, అన్ని విభాగాల జిల్లా అధికారులు, రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# చింతకాని సబ్ సెంటర్‌ను సందర్శించిన జిల్లా వైద్య శాఖ అధికారులు





**కాటారం,ఫిబ్రవరి 11 నవభూమి ప్రతినిధి:** కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల చింతకాని సబ్ సెంటర్ లో మంగళవారం రోజున నేషనల్ క్వాలిటీ అసూసర్స్ స్టాండర్డ్స్ అసూసర్స్ డాక్టర్.స్వామి కపాడియా,డాక్టర్.శరణప్ప గంగిర్ ల ఆధ్వర్యంలో నేషనల్ క్వాలిటీ అసూసర్స్ స్టాండర్డ్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ప్రజలకు అందుతున్న వైద్య సేవలు గురించి గర్భవతుల సేవలు బాలింత సేవలు,పిల్లలకు అందుతున్న టీకాల గురించి స్వయంగా అడిగి తెలుసు కున్నారు.గర్భవతులకు,బాలింతలకు పలు సూచనలు సలహాలు పాటించాలని తెలియ జేసారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్. రవి రాథోడ్,జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డా.శ్రీదేవి,డాక్టర్. ఉమాదేవి,డాక్టర్. ప్రమోద్,కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్.మౌనిక,డాక్టర్ హారిక,జిల్లా ఎక్వాస్ ప్రోగ్రాం టీం చిరంజీవి,మధు,ఎం ఎల్ ఏ చ్ పి డాక్టర్ లు గీత,ప్రియాంక, హెల్త్ సూపర్వైజర్స్ పద్మావతి,సరళ,ఆరోగ్య విస్తరణ అదికారి స్వామి, హెల్త్ అసిస్టెంట్ కాపర్తి రాజు,తేజావత్ సమ్మయ్య, ఏఎన్ఎం లు లక్ష్మి,మనోరమ,ఆశా కార్యకర్తలు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మృతుడు కుటుంబానికి అంతక్రియలకు ఆర్థిక సహాయం

## వనపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**పెబ్బేరు ఫిబ్రవరి 11 (నవభూమి):** వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం బునియాదిపురం గ్రామనికి చెందిన వజగౌని ఆంజనేయులు గౌడ్ గత కొంతకాలం నుంచి అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మరణించడం జరిగింది. ఇట్టి విషయాన్ని కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్ ఎమ్మెల్యే మేఘారెడ్డి దృష్టికి తీసుకెళ్లగా తన వంతుగా 5,000 రూపాయలు మెగా రెడ్డి చేయూత కింద ఆర్థిక సహాయం ప్రకటించగా పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్ 5000 రూపాయలు అందించడం జరిగింది , ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరే నరేందర్, వజగౌని విజయ్ గౌడ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మారమోని నాగన్న, ఉపేందర్ గౌడ్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఆంజనేయులు, శ్యామ్, మహేష్, వెంకటయ్య గౌడ్, అంబటి అంజి,బుచ్చి బాబు గౌడ్, బుచ్చిబాబు మోహన్ గౌడ్ పాల్గొన్నారు .



# ధ్యానం వలన మానసిక ప్రశాంతత లభిస్తుంది

## కాటారంలో ఉచిత యోగ,ధ్యాన శిక్షణ తరగతులు






కాటారం,ఫిబ్రవరి 11 నవభూమి ప్రతినిధి: జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రం లోని అయ్యప్ప ఫంక్షన్ హాల్ లో శ్రీ రామ చంద్ర మిషన్,హార్ట్ ఫుల్ నెస్ సంస్థ ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మూడు రోజులుగా నిర్వహించ బోయే ధ్యాన శిక్షణ తరగతులను సోమవారం రోజున సాయంత్రం ప్రారంభించారు.రెండవ రోజు మంగళవారం కూడా సాధకులు ధ్యాన శిబిరంలో అధిక సంఖ్యలో పాల్గొన్నారు.మొత్తానికి ఉచిత ధ్యాన శిబిరానికి విశేష స్పందన లభించింది.ఈ శిబిరం సోమ,మంగళ,బుధ వారాల్లోనిర్వహిస్తానని నిర్వాహకులు తెలిపారు.సాయంత్రం 6 గంటల నుండి 7.30 వరకు 15 సంవత్సరాల వయస్సు పై బడిన వారు ఈ శిక్షణ తరగతులలో పాల్గొని వారి వారు అనారోగ్య సమస్యలను నివారించు కోవాలని సూచించారు.ప్రజలు అనేక సమస్యలతో బాధ పడుతూ,మానసిక ఒత్తిడికిగురవుతున్నారని వీరికి ఈ ధ్యానం ద్వారా మంచి ఫలితం ఉంటుందని నిర్వాహకులు తెలియజేసారు.

# పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తితో నేదికలందించాలి

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్



జనగామ నవభూమి ప్రతినిధి ఫిబ్రవరి 11 పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని వాటికి వెంటనే నివేదికలు అందించాలని అధికారులకు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఆదేశించారు. మంగళవారం జిల్లాలోని వివిధ పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులపై సంబంధితవిద్యాశాఖ,ఇంజనీరింగ్ అధికారులతో కలెక్టరేట్ కార్యాలయము నుండి జూమ్ మీటింగ్ ద్వారా కలెక్టర్ సమీక్షించారు.పాఠశాలలకు మంజూరైన పనులు వాటికి కేటాయించిన నిధులు అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సూచనల ప్రకారంగా విద్యాశాఖ అధికారులు ఇంజనీర్ ఇంజనీరింగ్ అధికారులు సంయుక్తంగా సమన్వయంతో పనులు పూర్తి చేయాలని, నిధులను కూడా అదే విధంగా ఖర్చు చేయాలన్నారు. మంజూరైన నిధులకు మించి ఖర్చు చేయరాదని సూచించారు.సైన్స్ ల్యాబ్ గ్రీన్ స్కూల్ వంటినిర్మాణాలను చేపట్టాలన్నారు.అదేవిధంగా కోతులు కుక్కలు పాఠశాలల్లోకి ప్రవేశించకుండా సోలార్ ఫెన్సింగ్ చేయించాలని సోలార్ లైట్స్ లను ఏర్పాటు చేయించాలన్నారు.పూర్తయిన పనులను ఎంబి రికార్డ్ చేసి వెంటనే నివేదిక అందించాలన్నారు.ఈ జూమ్ మీటింగ్లో విద్యాశాఖ అధికారి రమేష్ శ్రీనివాస్ శ్రీధర్ ఇంజనీరింగ్ అధికారులు ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు బాల్యం నుండే ధ్యానం అలవర్చుకోవాలి

## జిల్లా పిరమిడ్ సొసైటీ అధ్యక్షులు గడ్డం రామకృష్ణ



మహాముత్తారం ఫిబ్రవరి11 నవభూమి: మహాదేవపూర్ మండలంలోని అంబటిపల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాలలో పిరమిడ్ స్పిరిచువల్ సొసైటీస్ మూవ్మెంట్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో విద్యార్థులకు ధ్యానం పట్ల అవగాహన కల్పించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా పిరమిడ్ సొసైటీ అధ్యక్షులు గడ్డం రామకృష్ణ విద్యార్థులకు ధ్యానం వల్ల కలిగే లాభాలను వివరించారు. విద్యార్థులు ధ్యానం చేయడం ద్వారా జ్ఞాపకశక్తి పెరుగుదల, మానసిక ప్రశాంతత, సంపూర్ణ ఆరోగ్యం వంటి ఇంకా అనేక ప్రయోజనాలు లభిస్తాయని తెలిపారు. విద్యార్థులు బాల్యం నుండే ధ్యానంను ఒక మంచి అలవాటుగా పాటించాలన్నారు. ప్రతిరోజు ధ్యానం చేయడం ద్వారా చదువులో బాగా రాణించగలరని తెలిపారు. మనసులోని ఆలోచనల సాంద్రత తక్కువై మానసిక ఒత్తిడి దూరమై దేహానికి మరింత శక్తి లభిస్తుందన్నారు. ధ్యానం అంటే శ్వాస మీద ధ్యాస అని ఇది చాలా తేలికైన విషయమని దీని ద్వారా అద్భుతమైన ప్రయోజనాలు కలుగుతాయని ప్రతి ఒక్కరు ధ్యానం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు కోటగిరి వెంకట్రాజం, ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యాయులు చల్ల మొండయ్య, జిల్లా పిరమిడ్ సొసైటీ కమిటీ సభ్యులు సూరం శ్రీదేవి మరియు రజిని, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నస్తూరుపల్లి అడవిలో పెద్దపులి కలకలం



కాటారం,ఫిబ్రవరి 11 నవభూమి ప్రతినిధి: జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం లోని నస్తూరుపల్లి గ్రామ సమీప అడవి ప్రాంతంలో పెద్దపులి సంచారం కలకలం రేపింది.పెద్దపులి అడుగుల ఆనవాళ్ళతో పెద్దపులి సంచరిస్తున్నట్లు గుర్తించారు.పలు చోట్ల పెద్దపులి అడుగులు కనపడడంతో చుట్టూ ప్రక్కల గ్రామాల ప్రజలు భయాందోళనకు గురయ్యారు.అడవిలో పశువుల కాపరికి కూడా పెద్దపులి మహాదేవపూర్ అడవి ప్రాంతంలో కనిపించినట్లు గ్రామస్తులు తెలిపారు. అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వడంతో అటవీ శాఖ సిబ్బంది అడవి ప్రాంతంలోసందర్శించి పలు చోట్ల పులి అడుగులను గుర్తించారు.అడవి లోకి గ్రామాల్లోని ప్రజలు ఎవరూ వెళ్ళద్దని అటవీ శాఖ అధికారులు సూచించారు.పెద్దపులి ఎప్పుడు వచ్చింది,ఎటు పోతుంది అనే కోణంలో అటవీ శాఖ అధికారులు అన్వేషణ మొదలు పెట్టారు.

# పాలకుర్తిలో పలువురు కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి చేరిక

## బీఆర్ఎస్ నేత మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

పాలకుర్తి నవభూమి ఫిబ్రవరి 11జిల్లాలోని పాలకుర్తి మండల కేంద్రంలో బీఆర్ఎస్ నేత మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో మంగళవారం మండల కేంద్రానికి చెందిన పాలకుర్తి పట్టణ విశ్వబ్రాహ్మణ మండల ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ మండల నాయకులు రాజేంద్ర చారి, నాయకులు గుంజే శివ, పన్నీరు యాకన్న, తదితరులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పసునూరి నవీన్ కుమార్,బోబ్బాల అశోక్ రెడ్డి, తదితర నాయకులు పాల్గొన్నారు.



# రానున్న స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ దే విజయం ఎర్రబెల్లి

## బీఆర్ఎస్ నేత మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



పాలకుర్తి నవభూమి ఫిబ్రవరి 11 జిల్లాలోని పాలకుర్తి నియోజవర్గం కొడకండ్ల మండల కేంద్రంలోని బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ.. ప్రతీ ఒక్క కార్యకర్త ధైర్యంగా ముందుకు వెళ్ళాలని, రానున్న స్థానిక ఎన్నికల్లో మనదే విజయమని, ఎవ్వరు బయపడకండి మీకు ఏ కష్టం వచ్చిన నేనున్నానని, కొడకండ్ల టెక్స్‌టైల్ పార్క్ మరుగున పడేసారని, మహిళలను మోసం చేసి ఓట్లేసుకున్న వారిని ప్రశ్నించండని, మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకా అబద్ధాలతోనే కాలం వెలదీస్తుందని, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో సర్పంచ్ లు, ఎంపీటీసీలు, జడ్పిటిసి స్థానాలు ఆరు మండలాల్లో మన పార్టీ గెలవబోతున్నదని,ఎన్నికల్లో పంచిన గ్యారెంటీ కార్డులు ఎటు పోయినాయని, స్థానిక ఎన్నికలు వస్తున్నాయని గ్రామ సభలు పెట్టి గ్రామాల్లో అలజడులు సృష్టిస్తున్నారన్నారు.

# పెబ్బేరు పట్టణ నూతన మున్సిపల్ కమిషనర్ మర్యాదపూర్వకంగా శుభాకాంక్షలు

## మున్సిపల్ మాజీ వైస్-చైర్మన్ కర్రెస్వామి



పెబ్బేరు ఫిబ్రవరి 11 (నవభూమి): పెబ్బేరు పట్టణ నూతన మున్సిపల్ కమిషనర్'గా బాధ్యతలు చేపట్టిన అశోక్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వారికి శుభాకాంక్షలు తెలిపిన అనంతరం వారికి ప్రస్తుతం పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలో నెలకొన్న పలు సమస్యలపైన వారికి వినతిపత్రం అందజేసిన పెబ్బేరు పట్టణ మున్సిపల్ మాజీ వైస్-చైర్మన్ కర్రెస్వామి, మాజీ కౌన్సిలర్లు పార్వతి మహేందర్ గౌడ్, గోపిబాబు, బిఆర్ఎస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ దిలీప్ రెడ్డి, యువనాయకులు ఎద్దుల సాయినాథ్, మంగరాయి మణ్యం, సిద్ధి రాములు, వసంత్ రావు, వేణు, విరేష్ తదితరులు.

# పెబ్బేరు మండల ఎస్సి పెడరేషన్ నూతన కమిటీ ఎన్నిక

పెబ్బేరు ఫిబ్రవరి 11 (నవభూమి): పెబ్బేరు మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్ నందు ఎస్సి పెడరేషన్ రాష్ట్ర కన్వీనర్ పసుపుల రామకృష్ణ ఆధ్వర్యంలో పెబ్బేరు మండల ఎస్సి పెడరేషన్ నూతన కమిటీ కన్వీనర్'గా గుడిసె వేణు ని మండల కో కన్వీనర్'గా ఎనుముల గంగాధర్ ని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సి పెడరేషన్ రాష్ట్ర కన్వినర్ పసుపుల రామకృష్ణ, ఎస్సి ఫెడరేషన్ జిల్లా కన్వినర్ బి.రమేష్, శ్రీ రంగాపూర్ మండల ఎస్సి ఫెడరేషన్ కన్వినర్ జె పర్వతాలు, ఎస్సి పెడరేషన్ సోషల్ మీడియా ఆశన్న, శ్రీ రంగాపూర్ పట్టణ ఎస్సి పెడరేషన్ కోశాధికారి జె రాముడు, శ్రీ రంగాపూర్ మండల ఎస్సి ఫెడరేషన్ యూత్ కన్వినర్ జె.వంశీ కుమార్, శ్రీరంగాపూర్ పట్టణ ఉపాధ్యక్షులు కె.రవి కుమార్, పట్టణ ట్రెజరర్ కె.నాగరాజు, ఎస్సి పెడరేషన్ సభ్యులు జె సురేష్ పెబ్బేరు మండల ఎస్సి పెడరేషన్ సభ్యులు ఎనుముల సాయి కుమార్, సాయి వినోద్, సాయికుమార్, నరేష్, వీరేష్, తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి ఫిజికల్ సైన్స్ టెస్ట్‌కి ఎంపికైన విద్యార్థి మనోజ్



**వీపనగండ్ల ఫిబ్రవరి 12 నవభూమి** వీపనగండ్ల లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పి మనోజ్ మంగళవారం వనపర్తి జిల్లా కేంద్రంలో ఫిజికల్ సైన్స్ ఫోరం టాలెంట్ పరీక్షలు ద్వితీయ స్థానం సాధించారు. టాలెంట్ పరీక్షలో ద్వితీయ స్థానం పొందిన మనోజ్ కు డి సి ఈ బి కార్యదర్శి చంద్రశేఖర్, ఏ ఎం ఓ మహానంది నగదు బహుమతి అందజేశారు. జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానం పొందిన మనోజ్ విద్యార్థి రాష్ట్రస్థాయి ఫిజికల్ సైన్స్ ఫోరం టాలెంట్ టెస్ట్ కు ఎంపిక ఇవ్వడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాను ప్రకాష్, సి అర్ పి వెంకటేష్, పాఠశాల ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

## ధ్యానం సర్వరోగ నివారిణి,, పిరమిడ్ సొసైటీ ధ్యాన ప్రచార కార్యదర్శి బంగ్లా ఆంజనేయరెడ్డి






**వీపనగండ్ల ఫిబ్రవరి 12 నవభూమి** ధ్యానంతో గుండె జబ్బులు, బిపి,షుగర్, వ్యాధులను ధ్యానం చేసి తగ్గించుకోవచ్చని అన్నారు మోకాళ్ళ నొప్పులను తగ్గించుకోవచ్చని అన్నారు ధ్యాన ప్రచారకర్తలు, మంగళవారం వీపనగండ్ల మండలంలోని సంగినేనిపల్లి, సంపత్ రావు పల్లి,, సింగవరం, గోపులాపూర్ గ్రామాలలో ప్రజలకు ధ్యానం చేసే పద్ధతి పై శిక్షణ నిచ్చి అవగాహన కల్పించారు. నిత్యజీవితంలో అనేక సమస్యలతో సతమతమవుతూ ఎదుర్కొనే ఒత్తిడి నుంచి ధ్యానం చేసి బయట పడగలుగుతామని వారు అన్నారు. అనేక మానసిక రుగ్మతల నుంచి బయటపడతామని వారు అన్నారు. శ్వాస మీద ధ్యాస అనే ధ్యానం చేసి తాము పొందిన అనేక శారీరిక మానసిక లాభాల గురించి ప్రజలకు వివరించారు. ధ్యానం చేయడం ద్వారా రోగ నిరోధక శక్తి పెరుగుతుందని వారు అన్నారు. చిన్నప్పటినుంచి ధ్యానం చేస్తే భవిష్యత్తులో వ్యాధులు రాకుండా కాపాడుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో పిరమిడ్ సంస్థ సభ్యులు బాలకృష్ణారెడ్డి,, , కృష్ణ మదిలేటి,, రాజేశ్వరి, శైలజ, జ్ఞానేశ్వరి, బాలమ్మ, సవరయ్య, వెంకటలక్ష్మి సుభద్ర, తదితరులు పాల్గొన్నారు.

### శిథిలం అవుతున్న
# అలనాటి వైభవం

**ఖిల్లాఘణపురం, నవభూమి:** అలనాటి రాచరికానికి నిదర్శనంగా, పరిపాలనా వైభవానికి ప్రతీకగా నిలిచిన ఖిల్లాఘణపురం కోట క్రమంగా శిథిలావస్థకు చేరుతోంది. 13వ శతాబ్దంలో కాకతీయుల పరిపాలనా కాలంలో ఎత్తయిన రెండు గుట్టలను కలుపుతూ ఈ కోటను నిర్మించారు. కాకతీ యుల కళావైభవానికి దర్పణంగా నిలిచిన ఈ కోట చుట్టూ పరుచుకున్న ఆకు పచ్చని అందాలు సందర్శ కులకు కనువిందు చేస్తున్నాయి. కోటలోనున్న వీరాంజ నేయ స్వామి దేవాలయం, నిర్మాణాలు, శిల్ప సంపద, చెరువులు అలనాటి వైభవానికి సజీవ ప్రతీకగా నిలిచాయి. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రం నుంచి 24 కిలోమీటర్లు, వనపర్తి జిల్లా కేంద్రం నుంచి 28 కిలోమీటర్ల దూరంలో ఖిల్లాఘణపురం గ్రామ శివారు లో ఈ కోట ఉంది. బలమైన కోట గోడలు, ఆకర్షణీ యమైన, ద్వారాలు పర్యాటకులను ఆకట్టుకుంటాయి. ఆకట్టుకునే అలనాటి నిర్మాణాలు కోట ముందు భాగంలోని ఆలయంలో కొలువు దీరిన వీరాంజనేయ స్వామి కాకతీయ పాలకులతో పూజలందుకున్నట్లు స్థానికులు చెప్తుంటారు. కోటలో భాగంగా ఎత్తయిన ప్రాంతంలో నిర్మించిన బురుజు పైన యుద్ధ సమయాల్లో శత్రువులపై దాడి చేసేం దుకు ఉపయోగించిన ఫిరంగి నేటికీ చెక్కు చెదర లేదు. కోటలో కళా నైపుణ్యం ఉట్టిపడే మూడు ప్రవేశ ద్వారాలు, సైనికుల స్థావరాలు, కోట లోపల రాతి సింహాసనం, మంత్రులు, సేవకుల నివాసాలు, సభా మందిరం తదితర నిర్మాణాలున్నాయి. మంత్రసాని మేడ గోడలు శిథిలావస్థకు చేరింది. అలాగే ఏడాది పొడవునా నీరు ఉండే దుర్గం చెరువులు, నేతి గుండం, పాల గుండం, చీకటి చెలిమె అప్పట్లో ప్రజల దాహార్తిని తీర్చాయి. పెద్ద బండరాళ్ల మధ్యలో ఉండే దొంగల బాట, ఎత్తయిన బండరాళ్లు యువతీ, యువకులకు ట్రెక్కింగ్ చేయడానికి అనువైన ప్రాంతా లున్నాయి.





అప్పటి మట్టి గోడల ఇళ్లు, కట్టడాలు, చుట్టూ ప్రకృతి అందాలు కనుల విందు చేస్తాయి. సామంత రాజుల పాలనలో..ఖిల్లాఘణపురం ప్రాంతాన్ని కాకతీయ సామ్రాజ్యా నికి, సామంత రాజులైన రేచర్ల పద్మ నాయక, మల్యాల, గోన వంశస్తులు పరిపాలించారు. రుద్రమ దేవి పాలనా కాలంలో స్థానిక రాజు మల్యాల గుండా దండాధీశుడు (మల్యాల గుండన్న) కోటతో పాటు గణపసముద్రం చెరువు, సరస్సులను గోన గన్నారెడ్డి సహాయంతో నిర్మించారు. గణపసముద్రం చెరువు ఇప్పటికీ వేలాది ఎకరాలకు సాగునీరు అందిస్తోంది. చేపలు పెంచడం వల్ల మత్స్యకారులకు జీవనోపాధి కలుగుతోంది. మల్యాల గుండ దండాధీశుడు గోన బుద్దారెడ్డి కుమార్తెను వివాహం చేసుకున్నట్లు ప్రచా రంలో ఉంది. కాకతీయ రుద్రమదేవి పాలన అనంతరం ప్రతాపరుద్రుడు గణపురం రాజైన గణప రెడ్డి కుమారుడు గోన గన్నారెడ్డిని భూత్‌పూర్ యుద్ధం లో ఓడించాడు. అతడి కుమార్తెను కోటలోనే వివాహ మాడినట్లు వరంగల్‌లోని వేయి స్తంభాల గుడి శిలా శాసనంలో పేర్కొనబడింది. మొగల్ సామ్రాజ్య చక్ర వర్తి అయిన ఔరంగజేబు కోటలోకి ప్రవేశించి, ఆల యాలను ధ్వంసం చేసినట్లు ప్రచారంలో ఉంది. గుప్త నిధుల కోసం తవ్వకాలు కోటలో గుప్త నిధుల కోసం దుండగులు తవ్వకాలు జరుపుతుండటంతో కోట బీటలు వారుతోంది. కట్టడా లు ధ్వంసం అవుతున్నాయి. కోటను దర్శించడానికి సరైన రోడ్డు మార్గం లేదు. కోట పైకి ఉన్న మెట్ల దారి ధ్వంసం కావడంతో పర్యాటకులు ఇబ్బంది పడాల్సి వస్తోంది. ఇటీవల నిర్వహించిన వీరాంజనేయ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయం వరకు మట్టి రోడ్డు నిర్మించడంతో రాకపోకలకు అనువుగా మారిం ది. ఎనిమిది సంవత్సరాల క్రితం వనపర్తి జిల్లా కలె క్టర్ శ్వేతా మహంతి ఆధ్వర్యంలో అధికారులు ఖిల్లాలో పర్యటించారు. గత ఎన్నికల సమయంలో మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి, ఎమ్మెల్యే మేఘారెడ్డి ఖిల్లాగట్టు ను అభివృద్ధి చేసి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దు తామని హామీలు ఇచ్చినా, నేటికీ కార్యరూపం దాల్చక పోవడంపై అసంతృప్తి వ్యక్తం అవుతోంది.

## కనులపండువగా కల్యాణ మహోత్సవం

**ఖిల్లాఘణపురం, నవభూమి:** వనపర్తి జిల్లా, ఖిల్లాఘణ పురం మండలంలోని గట్టుకాడిపల్లిలో వేంక టేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు వైభ వంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా సోమవారం స్వామివారి కల్యాణా న్ని కనుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేఘారెడ్డి దంపతు లు స్వామి వారికి పట్టు వస్త్రాలు, తలం బ్రాలు సమర్పించారు. అంతకు ముందు కల్పవృక్ష వాహనంపై స్వామి వారిని ఊరేగించారు. అనంతరం దేవతా మూర్తుల ఉత్సవ విగ్రహాలను పల్లకిలో కల్యాణ మండపానికి తీసుకువెళ్లారు. పట్టువస్త్రాలు, ఆభరణాలతో అందంగా అలంకరించారు. అనంతరం స్వామి, అమ్మవార్ల కల్యాణాన్ని అంగరంగ వైభవంగా జరిపించారు. మాం గళ్యధారణ అనంతరం పూలదండల మార్పి డి సమయంలో వేద పండితుల నృత్యాలు భక్తులను ఆకట్టుకున్నాయి. ఆ తర్వాత పురోహితులు స్వామి, అమ్మవార్లకు తలం బ్రాలు పోసి, భక్తులతో కలిసి పుష్పయాగం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేఘారెడ్డి దంపతులను ఆలయ కమిటీ నిర్వాహకులు పట్టువస్త్రాలతో సత్కరించి, ఆశీర్వదించారు. ఆ తర్వాత హన్మంతు సేవ నిర్వహించారు.

